వైఎస్సార్‌సీపీతోనే 'దుర్గం' అభివృద్ధి


మహంతపురంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య


రోడ్‌షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఉమా

- ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి.. వైఎస్సార్‌సీపీని గెలిపించండి
- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, పార్టీ నేత ఉమా


బోయలపల్లిలో ప్రచారం చేస్తున్న దృశ్యం


ముదిగల్లులో ప్రచారం చేస్తున్న తలారి ఉషా

కుందుర్పి: వైఎస్సార్‌సీపీతోనే కళ్యాణదుర్గం అభివృద్ధి సాధ్యమని, సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య కోరారు. మండలంలోని నిజవళ్లి, వెంకటంపల్లి, మహంతపురం, కదరంపల్లి, కెంచంపల్లి, కలిమిగొలిమి, అప్పాజిపాళ్యం, కొలిమిపాళ్యం, జంబుగుంపల, జానంపల్లి, అపిలేపల్లి, మందలపల్లి గ్రామాల్లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, పార్టీ నేత ఉమామహేశ్వర నాయుడుతో కలిసి ఎన్నికల రోడ్ షో నిర్వహించారు. రంగయ్య మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీతోనే కళ్యాణదుర్గం అభివృద్ధి సాధ్యమన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రతి గడపకూ అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంతోనే పేదలకు మేలు జరుగుతుందని చెప్పారు. ప్రస్తుతం టీడీపీ అమలు కానీ హామీలను గుప్పించి, ప్రజలను మోసం చేసేందుకు టీడీపీ కుట్ర పన్నుతోందన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.

రాజకీయ ముసుగులో టీడీపీ అభ్యర్థి...

టీడీపీ అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు రాజకీయ ముసుగులో కళ్యాణదుర్గం వచ్చారని పార్టీ నేత ఉమామహేశ్వర నాయుడు విమర్శించారు. కళ్యాణదుర్గంలో రంగయ్య ఎమ్మెల్యేగా గెలుస్తారని, జగనన్న సీఎం అవుతారని అన్నారు. ఈ 14 రోజులు చాలా కీలకమని, ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుందామని కోరారు. నియోజకవర్గ కష్టసుఖాలు తెలియని అమిలినేని ఆరేళ్ల క్రితం 114 చెరువులకు నీరు ఇస్తానని టెండరు దక్కించుకున్నాడని, ఇప్పుడు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రజల ముందుకు వచ్చాడన్నారు. త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఊరి చివరన డేరా వేసుకున్న టీడీపీ అభ్యర్థి అమిలినేనిని తరలికొట్టాలని కోరారు. జెడ్పీటీసీ రాధాస్వామి, ఎంపీపీ నాగరాజు, వైస్ ఎంపీపీలు శ్రీలక్ష్మి, భీంరెడ్డి, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ పాలాక్షి, మాజీ సర్పంచు సుదర్శన్ రెడ్డి, మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, జేసీఎస్ కన్వీనర్ రాము, సింగిల్ విండో అధ్యక్షుడు వన్నూర్‌రెడ్డి, సర్పంచులు జగన్, ప్రభాకర్, అతావుల్లా, విజయ్, ఓబన్న, గంగాధర్, కురుబ సంఘం అధ్యక్షులు గోపాల్, రామ్మూర్తి, మార్కెట్ యార్డు డైరెక్టర్ లింగప్ప, రైతు సంఘం అధ్యక్షుడు కృష్ణారెడ్డి, వెంకటేశులు, హనుమంతరాయుడు, మాజీ జెడ్పీటీసీ ఈరన్న, రాజగోపాల్, లింగన్న, పెద్ద ఓబిలేశు, నాగలక్ష్మి, కృష్ణారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి

కళ్యాణదుర్గం రూరల్: జగనన్నతోనే సంక్షేమాభివృద్ధి సాధ్యం అని తలారి ఉషా అన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని ముదిగల్లులోని 4,5, వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ శ్రీనివాసలు, కౌన్సిలర్ గోపారం హేమావతి, గోవిందరెడ్డి, నరేంద్రరెడ్డి, హనుమంతురావు, రాము, ఎర్రిస్వామి యాదవ్, ధనంజియాదవ్, బ్రహ్మయ్య, భీమలింగ పాల్గొన్నారు.

12 వార్డులో ప్రచారం

కళ్యాణదుర్గం రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో వైఎస్సార్‌సీపీ నాయకుడు తిరుమల వెంకటేశులు సోమవారం ప్రచారం చేశాడు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించాడు.

గ్రామాల్లో రంగయ్య రోడ్‌షో

కళ్యాణదుర్గం రూరల్: బోరంపల్లి, వెంకటపల్లి, ముద్దినాయనపల్లి, మౌతికపురం, కాపర్లపల్లి, పీటీ ఆర్ పల్లి, పీటీఆర్‌పల్లి తండా, కోడిపల్లి, వర్లి, బొట్లువానిపల్లి, దురదకుంట గ్రామాల్లో రోడ్‌షో ఉంటుంది. ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పాల్గొననున్నట్లు ఎంపీపీ మారుతమ్మ తెలిపారు.

కళ్యాణదుర్గం రూరల్: మండలంలోని బోయలపల్లి, దాసంపల్లి, కామక్కపల్లి గ్రామాల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణను గెలిపించాలని నాయకులు సోమవారం ప్రచారం చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు చందనశివాజీ, హనుమంతురాయుడు, నారాయణరెడ్డి, జైపాల్ రెడ్డి, నరేంద్రరెడ్డి, జానకిరెడ్డి, ఎంపీటీసీ సతీష్, తిమ్మరాయుడు, నాగేంద్ర, మాధవ్ పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌తోనే అభివృద్ధి, సంక్షేమం


ఆయతపల్లిలో ప్రచారం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి


ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన రంగచేడు వాసులు

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. మండలంలోని ఆయతపల్లి, 74 ఉడేగోళం , మల్లాపురం , మల్లాపురం తండా, మెచ్చిరి గ్రామాల్లో రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి గౌని ఉపేంద్రరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, జెడ్పీటీసీ మల్లికార్జునతో కలిసి సోమవారం ఎన్నికల ప్రచారం చేశారు. ప్రచారంలో మహిళలు, వృద్ధులు, యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్‌తోనే సంక్షేమం సాధ్యమన్నారు. గతంలో 14 ఏళ్లపాటు సీఎంగా పనిచేసిన చంద్రబాబును ప్రజలు ఎవరూ నమ్మడంలేదన్నారు. ఆయన అధికారం కోసం అరచేతిలో వైకుంఠం చూపిస్తారని, అధికారంలోకొస్తే ప్రజలను వంచించడం ఆయన నైజమన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాలు ప్రవేశపెడితే రాష్ట్రం మరో శ్రీలంక అవుతుందని గగ్గోలు పెట్టాడన్నారు. ఇప్పుడేమో ఎన్నికలు వచ్చాయని అమ్మఒడి ఇస్తానని చెప్తున్నాడని అన్నారు. తాను చేస్తే రాజకీయం.. ఇతరులు చేస్తే వ్యభిచారం అన్న చందంగా చంద్రబాబు వ్యవహరిస్తున్నారన్నారు. చంద్రబాబుకు దోచుకోవడం, దాచుకోవడం తప్ప.. ప్రజా సమస్యలు పట్టవన్నారు. మంచి జరిగిన ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీనివాసులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు దురుగమ్మ, ఊలెమ్మ, కాపు వెంకటమ్మ, ఎంపీటీసీలు లక్ష్మి, అరుణ్ కుమార్, నాయకులు శివారెడ్డి, బోర్‌వెల్ నాగిరెడ్డి, వాల్మీకి సంఘం నాయ కులు ఎస్టీ సిద్దప్ప , మాజీ కౌన్సిలర్ వసంతరాజు, మాజీ జెడ్పీటీసీ వన్నప్ప, ఆర్టీ కాంతారెడ్డి, శ్యాం సుందర్ రెడ్డి, ఉపసర్పంచ్ రామకృష్ణారెడ్డి, జనార్దనరెడ్డి, ఆనంద్ రెడ్డి, పాటిల్ వెంకటరెడ్డి, ధరణేష్ , మహానంది, అప్పాజి, ఉలుగప్ప, గోవిందప్ప, రాయంపల్లి రామాంజనేయులు , నగేష్ , రుద్రముని, హనుమంతరాయుడు, కిష్టప్ప, బోయ నగేష్ , మల్లికార్జున, చంద్రశేఖర్ రెడ్డి, దిలావర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు మెట్టు ఎన్నికల ప్రచారం

గుమ్మఘట్ట: మండలంలోని కలుగోడు, జె.వెంకటంపల్లి, గోనబావి, రంగసముద్రం గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు మండల కన్వీనర్ గౌనిలక్ష్మీకాంతారెడ్డి తెలిపారు.

వైఎస్సార్‌సీపీలో 35 కుటుంబాలు చేరిక

గుమ్మఘట్ట: మండలంలోని రంగచేడుకు చెందిన 35 ఎస్సీ కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీ లో సోమవారం చేరాయి. పార్టీ మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతారెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు వన్నప్ప, సర్పంచ్ కవిత, ఎంపీటీసీ మారెక్క ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. పార్టీలోకి చేరిన వారిలో ఎస్.లింగన్న, ఎస్.ధనుంజయ, పి.మల్లికార్జున, రంగప్ప, పి.తిప్పేస్వామి, మల్లేశి, బి.హనుమంతప్ప, వెంకటేశ్, ధర్మన్న, రుద్రన్న, కె.రుద్రప్ప, కొత్తపల్లి మారెన్న, తిప్పేస్వామి, పూజారి తిప్పేస్వామి, పి.రుద్రన్న, మారెన్న, కె.కొల్లన్న, కొత్తపల్లి తిమ్మప్ప, కె.మల్లేశప్ప, వన్నూరుస్వామి, గంగన్న, రాజశేఖర్, ఎర్రిస్వామి, ప్రభు, నాగభూషణం తదితరులు పార్టీలో చేరారు. కార్యక్రమంలో గోనబావి ప్రతాప్ రెడ్డి, శీన, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్‌ను గెలిపించండి


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

కణేకల్లు: త్వరలో జరగబోవు ఎన్నికల్లో సంక్షేమ సారథి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించాలని యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి కోరారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, ఎంపీటీసీలు వన్నూరుషా, గొల్ల ఉమతో కలిసి ఇంటింటా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు పైనేటి తిమ్మప్పచౌదరి, మార్కెట్‌యార్డు మాజీ చైర్‌పర్సన్ ఉషారాణి, మాజీ వైస్ చైర్మన్ యంద్రకాయల వన్నూరప్ప, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, కోఆప్షన్ సభ్యులు చిన్న సర్మస్, నాయకులు జయరామిరెడ్డి, వై.చంద్రమోహన్‌రెడ్డి, రాజేష్, టీఎస్ఎస్ రాఫ్, అజ్మతుల్లా, ఆర్కే బద్రీ, ఆదినద్గురు చంద్రశేఖర్‌రెడ్డి, హళ్లి నాగరాజు, సర్పంచులు భాస్కర్‌రెడ్డి, ఫణీంద్రగౌడ్, రామాంజనేయులు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా వాహన తనిఖీలు

గుమ్మఘట్ట: ఎన్నికల నిర్వహణలో భాగంగా వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని కె.పి.కుంట చెక్‌పోస్టు, వేపులపర్తి క్రాస్‌లో వాహనాలను బీఎస్ఎఫ్ మిలిటరీ దళాలతో తనిఖీలు చేపట్టారు. అంతకుముందు తాళ్లకెర, బీటీపీ గ్రామాల ప్రజలకు ఎన్నికల నిబంధనలపై అవగాహన కల్పించారు.

వేసవిలో జాగ్రత్తలు తీసుకోవాలి

బ్రహ్మసముద్రం : వేసవిలో ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి రాజేష్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని బొమ్మగానిపల్లి, ముప్పలకుంట గ్రామాల్లో ప్రజలకు వడదెబ్బ రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు తలపై టవల్ లేదా టోపీలను తప్పక ధరించాలన్నారు. ప్రజలు ఉదయం పది గంటల లోపు వ్యక్తిగత పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకోవాలన్నారు. సాయంత్రం 5 గంటలపైన పనులు చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎన్ఎం వన్నూరమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

కళ్యాణదుర్గం: త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆర్డీఓ డాక్టర్ రాణి సుస్మిత, సీడీపీఓ లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో ఓటు హక్కు వినియోగంపై అవగాహన కార్యక్రమం జరిగింది.

క్లుప్తంగా

వైఎస్సార్‌సీపీని గెలిపించండి


ఒకటో వార్డులో ప్రచారం చేస్తున్న మెట్టు గోవిందరెడ్డి సతీమణి యశోదమ్మ

రాయదుర్గంటౌన్: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి సతీమణి మెట్టు యశోదమ్మ కోరారు. సోమవారం పట్టణంలోని 1, 7 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ పొరాళ్ల శిల్ప, వార్డు కౌన్సిలర్లు భీమనపల్లి నాగవేణి, శివపుత్ర, పట్టణ కన్వీనర్ అరవా శివప్ప, వైఎస్సార్‌సీపీ నాయకుడు పొరాళ్ల శివకుమార్, పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కౌన్సిలర్లు కౌన్సిలర్లు పొరాళ్ల గోవిందరాజులు, మంజునాథ, దేవరాజు, కోఆప్షన్ సభ్యుడు నజీర్, మహిళా విభాగం కన్వీ నర్ వైజాగ్ రిబ్కా, చేనేత విభాగం నాయకుడు చుంచుల నాగప్ప, వార్డు ఇన్‌చార్జ్‌లు భీమ నపల్లి దివాకర్, గౌని శ్రీరామిరెడ్డి, కృష్ణమూర్తి, గోరంట్ల సత్యనారాయణ, రాము, అంజి పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ

కళ్యాణదుర్గం రూరల్: ఆర్టీటీ సెట్‌కు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. కళ్యాణదుర్గం జోన్ మండలి ఉపాధ్యాయుల సహకారంతో ఉచిత శిక్షణ ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ తెలిపారు. సోమవారం పట్టణంలోని కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్టీటీ రీజనల్ డైరెక్టర్ సబ్బారావు, ఉపాధ్యాయుల సంఘల ప్రతినిధులు ఈశ్వరయ్య, నరసింహులు, ఫల్గుణ ప్రసాద్, రాయల్ వెంకటేశులు, నరసింహారెడ్డి, తిప్పేస్వామి, సతీష్, బాలా రామ్మోహన్, రమేష్, పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక


వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య

శెట్టూరు: మండలంలోని మంగంపల్లిలో కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి పది కుటుంబాలు సోమవారం చేరాయి. వీరు ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య , వైఎస్సార్‌సీపీ నేత ఉమా సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో గొల్ల వీరేష్, చిత్తయ్య, మల్లేష్, గొల్ల మాలింగప్ప, గొల్ల వెంకటేశులు, యాటకల్లు పూజరి చిత్రలింగ, చాకలి పాతన్న, గొల్ల నరసింహులు ఉన్నారు. మాజీ ఎంపీపీ గ్రామ బీమప్ప, వీరభద్రప్ప, సర్పంచ్‌లు ఈరన్న, నరసిహులు, మార్కెట్ యార్డ్ వైస్‌చైర్మన్ రామ్మోహన్ యాదవ్, ఎర్రంపల్లి కృష్ణమూర్తి యాదవ్, పాల్గొన్నారు.

వ్యక్తికి దేహశుద్ధి

బొమ్మనహాళ్: మండలంలోని ఓ గ్రామానికి చెందిన శ్రీరాములు అనే వ్యక్తికి మహిళలు సోమవారం దేహశుద్ధి చేశారు. అదే గ్రామానికి చెందిన ఓ మహిళకు అసభ్యకరంగా వాట్సాప్‌లో మెసేజ్‌లు పంపుతుండడంతో మహిళ అక్కచెల్లెలందరూ కలిసి దేహశుద్ధి చేశారు. కాగా స్థానికులు కొందరు పోలీస్‌స్టేషన్ వరకు వెళ్లకుండా ఇరువురికి సర్దిచెప్పినట్లు తెలిసింది.

భారీగా కర్ణాటక మద్యం, సారా పట్టివేత



పట్టుబడిన మద్యం, బైకులను చూపుతున్న డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ, ఎస్ఐలు

కంబదూరు: కర్ణాటక నుంచి అక్రమంగా ఆంధ్రాకు తరలిస్తున్న మద్యాన్ని కంబదూరు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో సీఐ నాగరాజు, ఎస్ఐ ఆంజనేయులుతో కలిసి డీఎస్పీ వివరాలు వెల్లడించారు. సోమవారం తెల్లవారుజామున ఎస్ఐ ఆంజనేయులు తన సిబ్బందితో కలిసి అచ్చంపల్లి సమీపంలో వాహనాలను తనిఖీ చేస్తుండగా కనగానపల్లి మండలం వేపకుంటకు చెందిన గుజ్జల బ్రహ్మయ్య మద్యంతో పట్టుబడ్డాడన్నారు. మరో ముగ్గురు అక్కడి నుంచి పరారయ్యారన్నారు. వీరి నుంచి 15 బాక్సులలో ఉన్న 1,344 టెట్రా ప్యాకెట్ల మద్యం, మూడు బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరు కర్ణాటక ప్రాంతమైన పెద్దపల్లి నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి తిప్పేపల్లి, అనంతపురానికి తీసుకెళ్తుండగా పట్టుబడినట్లు తెలిపారు.

శెట్టూరు: రాయదుర్గం మండల కోతి గుట్టకు చెందిన ముత్రాశి అనిల్ నుంచి 180 టెట్రా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ రాంభూపాల్ తెలిపారు.

కళ్యాణదుర్గం రూరల్: పాలవాయి గ్రామం సమీపంలో నాటుసారా విక్రయిస్తుండగా పట్టుకున్నట్లు రూరల్ సీఐ చంద్రశేఖర్ సోమవారం తెలిపారు. గ్రామానికి చెందిన సుగాలి శారద నుంచి 30 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

'దుర్గం' అసెంబ్లీ బరిలో 13 మంది


విత్‌డ్రా కార్యక్రమంలో పాల్గొన్న ఆర్వో కరుణకుమారి

రాయదుర్గం: రాయదుర్గం అసెంబ్లీ ఎన్నికల బరిలో 13 మంది అభ్యర్థులు ఉంటారని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కరుణకుమారి తెలిపారు. సోమవారం నామినేషన్ల విత్‌డ్రా ప్రక్రియ సజావుగా ముగిసిందన్నారు. స్క్రూటినీలో రోజుకు 14 నామినేషన్లు ఓకే కాగా, స్వతంత్ర అభ్యర్థి ఒకరు సోమవారం విత్‌డ్రా చేసుకున్నారన్నారు. దీంతో మొత్తం 13 మంది బరిలో నిలిచారన్నారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా మెట్టు గోవిందరెడ్డి, కాంగ్రెస్-వడ్డే చిన్నప్పయ్య, టీడీపీ- కాలవ శ్రీనివాసులు, బహుజన సమాజ్ పార్టీ- నాగరాజు, భారత చైతన్య యువజన పార్టీ- ప్రతాప్‌రెడ్డితో పాటు మరో ఎనిమిది మంది స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉంటారన్నారు. వీరందరికీ గుర్తులు కేటాయిస్తామని తెలిపారు. ఏఆర్వో చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

పింఛన్‌దారులు సచివాలయాలకు వెళ్లొద్దు

రాయదుర్గంటౌన్: పింఛన్‌దారులు ఎవరూ సచివాలయాల వద్దకు వెళ్లొద్దని మున్సిపల్ కమిషనర్ కిశోర్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. గత నెల సచివాలయాల వద్ద పింఛన్ సొమ్ము అందుకున్న లబ్ధిదారులకు ఈనెల ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలతో బ్యాంకు ఖాతాలకు నేరుగా పింఛన్ సొమ్ము జమ చేయనున్నట్లు తెలిపారు. మరో వైపు ఆధార్ అనుసంధానం లేని ఖాతాల లబ్ధిదారులకు మే 3 నుంచి ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. రాయదుర్గం పురపాలక సంఘంలో పరిధిలో మొత్తం 6,813 మంది వివిధ రకాల పింఛన్‌దారులు ఉన్నారన్నారు. ఇది వరకే బ్యాంకు ఖాతాకు అనుసంధానమైన 5,003 మందికి నేరుగా బ్యాంకు ఖాతాలకు పింఛన్ డబ్బు జమ అవుతుందన్నారు. అనుసంధానం కాని 1,810 మంది పింఛన్‌దారులకు మే 3 నుంచి ఇంటి వద్దనే పంపిణీ చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

కంబదూరు: మండలంలోని పింఛన్‌దారులు పింఛన్ కోసం సచివాలయానికి రావొద్దని ఎంపీడీఓ సుధాకర్ రాజు సోమవారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 7,400 మంది పింఛన్ లబ్ధిదారులు ఉన్నారన్నారు. మే 1 నుంచి పింఛన్ లబ్ధిదారులకు ప్రభుత్వం నేరుగా పింఛన్ సొమ్మును బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తోందన్నారు. దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులున్నవారు, కిడ్నీ బాధితులకు మాత్రమే సచివాలయ సిబ్బంది పింఛన్ డబ్బులు అందిస్తారన్నారు.

పల్లెల్లో ఫ్లాగ్ మార్చ్

బొమ్మనహాళ్: గ్రామాల్లో శాంతిభద్రలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు కోరారు. సోమవారం మండలంలోని ఉద్దేహాళ్, దేవగిరి, నేమకల్లు, ఉంతకల్లు గ్రామాల్లో బీఎస్ఎఫ్ బలగాలతో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిచారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

వైభవంగా కువ్వాడమ్మ రథోత్సవం

బ్రహ్మసముద్రం : మండలంలోని పిల్లలపల్లిలో కువ్వాడమ్మ రథోత్సవం వైభవంగా జరిగింది. సోమవారం అమ్మవారి జాతరను గ్రామస్తులు ప్రారంభించారు. కువ్వాడమ్మ నూతన రథాన్ని తయారు చేయించారు. ఉదయం నుంచి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రథంపై ప్రతిష్టించి, గ్రామపెద్దలు చిన్నారులతో కలిసి నూతన రథాన్ని ఉత్సాహంగా లాగారు. ఎంపీపీ కంభం చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌లారి గోవిందప్ప అమ్మవారి నూతన రథానికి ప్రత్యేక పూజలు చేశారు.


రథోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు


మాట్లాడుతున్న ఆర్ఓ డాక్టర్ రాణి సుస్మిత

కళ్యాణదుర్గం: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో బరిలో ఉన్న వివిధ పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం గుర్తులను కేటాయించింది. ఈ మేరకు సోమవారం రాత్రి ఎన్నికల రిటర్నింగ్ ఆఫీసర్ డాక్టర్ రాణి సుస్మిత బరిలో ఉన్న అభ్యర్థులకు గుర్తులను కేటాయించారు. ఈనెల 18 నుంచి 25 వరకు 17 నామినేషన్లు దాఖలయ్యాయి. 26న పరిశీలనలో ఒక ప్రత్యామ్నాయ నామినేషన్ తిరస్కరించినట్లు ఆర్ఓ తెలిపారు. 29న స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసిన తగ్గపర్తి రామన్న విత్ డ్రా చేసుకున్నారని, మిగిలిన 15 మంది అభ్యర్థులకు గుర్తులను కేటాయించినట్లు తెలిపారు.

నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు, వారి గుర్తులు ఇలా..

అభ్యర్థిపేరు	రాజకీయ పార్టీ	గుర్తు
తలారి రంగయ్య	వైఎస్సార్‌సీపీ	సీలింగ్ ఫ్యాను
అమిలినేని సురేంద్రబాబు	టీడీపీ	సైకిల్
పేరంనేటి రాంభూపాల్ రెడ్డి	కాంగ్రెస్	హస్తం
హరిజన నాగమ్మ	బహుజన సమాజ్ పార్టీ	ఏనుగు
బంగారు గిరిప్రసాద్ రెడ్డి	ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి	బ్యాట్స్‌మెన్
పీఎం లక్ష్మణమూర్తి	జై భారత్ నేషనల్ పార్టీ	బ్యాటరీ టార్చ్
హరిజన వెంకటేశులు	జై భీంరావ్ భారత్ పార్టీ	కోటు
కురుబ ముక్కన్న	స్వతంత్ర అభ్యర్థి	ద్రాక్ష
గంగూలి సురేష్	స్వతంత్ర అభ్యర్థి	గ్యాస్ స్టవ్
తలారి విశ్వనాథ్	స్వతంత్ర అభ్యర్థి	మైక్
ననేవత్ బలరాంనాయక్	స్వతంత్ర అభ్యర్థి	టిల్లర్
బలిజ లక్ష్మీనారాయణ	స్వతంత్ర అభ్యర్థి	విజిల్
మీనుగ అశోక్	స్వతంత్ర అభ్యర్థి	బైనాక్యులర్
రమేష్ ఎగిటి	స్వతంత్ర అభ్యర్థి	త్రిభుజం
శ్రీరంగరాజుల గోపీనాథ్ రాయల్	స్వతంత్ర అభ్యర్థి	బ్యాట్

పార్టీ అంటే మాకు ప్రాణం!

- తుది శ్వాస వరకూ వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతాం
- కూటమి నాయకురాలికి తేల్చి చెప్పిన వైఎస్సార్‌సీపీ శ్రేణులు
- మెట్టును ఎదుర్కోలేక కుటిల రాజకీయం

రాయదుర్గం: 'మేము పార్టీ మారాం.. మాతో పాటు మీరూ మారండి.. ఏ కష్టమొచ్చినా చూసుకునే బాధ్యత మేము తీసుకుంటాం' అంటూ కూటమితో జతకట్టిన ఓ నాయకురాలు వైఎస్సార్‌సీపీ కేడర్‌కు ఫోన్లు చేసి పదే పదే బతిమాలుతోంది. అయితే తుది శ్వాస వరకూ వైఎస్సార్‌సీపీలోనే కొనసాగుతాం.. పార్టీ మారే పరిస్థితి ఉండదు' అని ఆమెకు నాయకులు గట్టిగా బదులు ఇచ్చారన్న విషయం రాయదుర్గంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఇటీవల కొందరు కౌన్సిలర్లు, పార్టీలోని ముఖ్య నాయకులతోనూ ఆమె చర్చలు జరపగా, చాలా మంది తిరగబడినట్లు తెలిసింది. కన్నతల్లి లాంటి వైఎస్సార్‌సీపీకి ద్రోహం చేసే ఆలోచన తమకు లేదని, మీ పద్ధతి మార్చుకోవాలని సమాధానం ఇచ్చారనే చర్చ జోరుగా సాగుతోంది.

బద్ధ శత్రువులు ఒక్కటయ్యారు!

ప్రజాబలం కూడగట్టుకొని, మంచికి మారుపేరుగా నిలిచిన వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని రాజకీయంగా ఎదుర్కొనే సత్తాలేక ఆ నాటి బద్ధ శత్రువులు, ఈ నాటి కూటమిలో మిత్రులుగా కలసి ఒక్కటయ్యారు. ఈ ఇద్దరిలో తెరముందు ఒకరు, తెరచాటున మరొకరు మెట్టుపై దుష్ప్రచారం చేస్తూ రాజకీయంగా లబ్ధిపొందాలనే కుట్రలు చేస్తున్నారు. వారి కలయికపైనే ప్రజల్లో విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వైఎస్సార్‌సీపీకి కంచుకోటగా రాయదుర్గం

రాయదుర్గం అంటేనే వైఎస్సార్‌సీపీకి కంచుకోట. పార్టీకి బలమైన కేడర్, నాయకత్వం ఉండే నియోజకవర్గం. ఇక్కడ వెన్నుపోట్లు, కుట్ర రాజకీయాలు ఎన్ని చేసినా వైఎస్సార్‌సీపీ గెలుపును అడ్డుకోవడం సాధ్యం కాదు. ఈ నేపథ్యంలో మెట్టు విజయం దాదాపు ఖరారైనట్టేనని అన్ని వర్గాల ప్రజలూ చెప్పుకుంటున్నారు. ప్యాకేజీలు ఎరచూపి అయినా గెలవాలనే టీడీపీ అభ్యర్థి ఆలోచనను ప్రజలు తిప్పికొడుతున్నారు. గత 20 రోజులుగా టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు పెరడగమే ఇందుకు నిదర్శనం.

టీడీపీలో భగ్గుమంటున్న విభేదాలు..

టీడీపీలో గ్రూపు తగాదాలు రోజుకో కోణంలో వెలుగుచూస్తున్నాయి. ఇటీవల ఆ పార్టీ అధినేత చంద్రబాబు పర్యటనలోనూ ఓ బీసీ నేతకు అవమానం జరగడం, ఓ మాజీ ఎమ్మెల్యే కుమారుడికి వాహనంలో చోటు ఇవ్వకపోవడం, ఓ బలమైన సామాజిక వర్గం నుంచి టికెట్ ఆశించి, భంగపడిన వ్యక్తి దూరం కావడం లాంటి కారణాలు వెరసి.. ఎన్నికల్లో ఆ పార్టీకి నష్టం తప్పదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

ఆర్థిక సాయం

రాయదుర్గంటౌన్: ఇటీవల కర్ణాటకలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బొమ్మనహాళ్ మండలం హరేసముద్రానికి చెందిన యువరైతు ఈడిగ దేవేంద్ర కుటుంబానికి కేబీ ప్యాలెస్ అశోక్‌కుమార్‌గౌడ్ చేయూత అందజేశారు. సోమ వారం హరేసముద్రానికి వెళ్లి మృతుడి భార్యకు రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు.